చంద్రబాబు రిమాండ్‌పై టీడీపీ శ్రేణులు నిరసన

విశాఖలో 144 సెక్షన్ అమలు
నగరం అంతా పోలీసులు పహారా

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 14 రోజుల రిమాండ్‌ను వ్యతిరేకిస్తూ టిడిపి శ్రేణులు విశాఖలో అనేకచోట్ల నిరసన తెలియజేశారు. వైసిపి ప్రభుత్వం కావాలనే చంద్రబాబును స్కిల్ డెవలప్మెంట్ కుంభకోణంలో ఇరికించిందని నేతలు ఆరోపించారు. కొవ్వొత్తులతో శాంతియుత నిరసన తెలియజేశారు. మచ్చలేని చంద్రబాబుకు అవినీతి మచ్చ వచ్చేలా వైసిపి సర్కార్ వివరంగా ప్రయత్నం చేస్తూ 74 ఏళ్ల వయసులో ఉన్న చంద్రబాబును చిత్రహింసలకు గురి చేస్తూ, సుదీర్ఘ విచారణ చేపట్టి రిమాండ్‌కు తరలించడంపై టిడిపి శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. అనేకమంది టీడీపీ నేతలను ఇప్పటికే రెండు రోజుల నుంచి పోలీసులు గృహ నిర్బంధంకు, అరెస్టులకు పూనుకోవడంతో ఆదివారం కూడా అనేక మంది ఇళ్లలోనే, పార్టీ కార్యాలయంలోనే తమ నిరసనను తెలియజేయాల్సిన పరిస్థితి నెలకొంది.

విజయ వాడలో ఏసీబీ కోర్టు రిమాండ్ విధించిన నేపథ్యంలో రాష్ట్రమంతటా హై అలర్ట్ నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లోకి విధించారు. విశాఖలో కూడా అడుగడుగునా పోలీసులు రాత్రి 7 గంటల నుంచి పహారా అధికమైంది. బీచ్ రోడ్డులో, జంక్షన్ల వద్ద, ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద పోలీసు బందోబస్తు ప్రత్యేక బలగాలతో నిర్వహించారు.

అనకాపల్లిని కరువు జిల్లాగా ప్రకటించాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: వర్షాలు లేక వేసిన వరి నారుమళ్లు ఎండిపోయి, అడపాదడపా పడిన వర్షాలకు వరి నాట్లు ఎండిపోయి అనకాపల్లి జిల్లా రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని, అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. మండలంలోని పాల్తేరు గ్రామంలో ఎండిన వరి నారుమళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ జిల్లాలోని 24 మండలాల్లో తీవ్ర కరువు దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం లక్షా 34వేల ఎకరాల్లో వరి సాగు చెయ్యాల్సి ఉండగా కేవలం 60 వేల ఎకరాల్లో మాత్రమే వరి ఉడుపులు అయ్యాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వ్యవసాయ, రెవెన్యూ అధికారులచే సర్వే చేయించి, కరువు జిల్లాగా ప్రకటించి నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయం కోసం తీసుకున్న బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని, రైతులకు, వ్యవసాయ కూలీలకు ఉపాధి పనులు కల్పించి ఆదుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిన నాగేశ్వరరావు, డి.చిన్నారావు, ఎ.అప్పన్న, జి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

దళితులపై జరుగుతున్న దాడులను నిరోధించాలి

విశాలాంధ్ర - కె.కోటపాడు: దళితుల ఐక్యత పరిరక్షణ ధ్యేయంగా మాల మహానాడు పనిచేస్తుందని ఉత్తరాంధ్ర అధ్యక్షుడు గొర్లె ఈశ్వరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రం కోటపాడులో మాలల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన గొర్లె ఈశ్వర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు, మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలపై ప్రభుత్వం నిరో ధించడం లేదని తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసులను తక్షణమే పరిష్కరించాలని, అత్యాచార నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు జగడం సత్యనారాయణ సూచనల మేరకు మాలల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ప్రతి మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర మాల మహానాడు కార్యదర్శి బోనాల అప్పారావు మాట్లాడుతూ దళితులకు సంక్రమించిన హక్కులు రాజ్యాంగం కల్పించిందని ప్రతి ఒక్కరు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో దళిత నాయకులు కె.అప్పల నరసమ్మ, కోకిల సాయి సుందరి, బి.విష్ణు, కాకర క్రాంతి కుమార్, నాగభూషణం పాల్గొన్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్ దిలీప్ కుమార్‌కు సన్మానం

విశాలాంధ్ర - హుకుంపేట: మండలంలోని గూడ పంచాయతీ కోడెల గ్రామానికి చెందిన దిలీప్ కుమార్ శ్రీకాకుళం ఎచ్చెర్ల ట్రిపుల్ ఐటీ కళాశాల సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియామకమయ్యారు. దీంతో ఆ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగ అధ్యక్షురాలు సందర్శించి దిలీప్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఆదివాసి ముద్దుబిడ్డ ట్రిపుల్ ఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియామకం అవడం ఆనందదాయకమన్నారు. కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి వి.చిన్నస్వామి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవంగా వినాయక చవితి పందిరి రాట

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం రేవిడి పంచాయితీ రైతులపాలెం గ్రామానికి చెందిన శ్రీ బంగారమ్మ తల్లి యూత్ ఆధ్వర్యంలో రైతుల పాలెం గ్రామంలో ప్రతి ఏడాది వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా పందిరి రాట వేశారు. వినాయక చవితి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం ఘనంగా పందిరి రాట వేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు మహిళలు, చిన్నపిల్లలు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి ఉట్ల సంబరం

విశాలాంధ్ర - వి.మాడుగుల: మండల కేంద్రంలోని కృష్ణాష్టమి పండుగ పురస్కరించుకొని గ్రామంలోని ఉట్ల సంబరం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ వేమవరపు ధర్మజా, వైస్ సర్పంచ్ శ్రీనాదు శ్రీనివాసరావు ప్రారంభించారు. గ్రామంలోని పలుచోట్ల ఉట్ల పందిరిలు నిర్మించి వాటికి ఉట్లని కట్టి స్థానిక పార్థసారధిస్వామి వారి ఆలయం నుండి ఊరేగింపుగా వెళ్లి యువత ఉట్లను కొట్టారు. స్వామివారిని భాజాభజంత్రిలతో గ్రామంలో ఊరేగించారు.

జనసైనికుల నిరసన

విశాలాంధ్ర - అనంతగిరి: ప్రముఖ పర్యాటక కేంద్రమైన బొర్రా గుహలను బంద్ చేసి ఆదివారం జన సైనికులు శాంతియుతంగా నిరసన తెలిపారు. అనంతరం జనసేన వాలంటీర్ కొర్రా రమేష్ మాట్లాడుతూ విజయవాడ మంగళగిరి వారహి ప్రత్యేక సమావేశానికి వెళ్తున్న జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ను పోలీసులు అడ్డగించి అరెస్టు చేయడం సరికాదన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావడం కోసం వీసా కావాలా పాస్పోర్ట్ కావాలా ఇవి రెండు లేకపోతే ఆంధ్ర రాష్ట్రానికి రావడానికి వీలు లేదా ఈ జగన్ ప్రభుత్వంలో అరాచకాలు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే పేద రైతులకు పెన్షన్ ఇవ్వలేక ఉద్యోగస్తులకు జీతం ఇవ్వలేక జగన్ విదేశాలకు పారిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు సాయి, త్రినాథ్, అఖిల్,రాయుడు, రమేష్ ,అప్పలస్వామి తదితరులు ఉన్నారు.

వీనుల విందుగా ఆర్జిత సేవలు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి సన్నిధిలో ఆర్జిత సేవలు ఘనంగా జరిగాయి. ఉదయం స్వామివారి సన్నిధిలో స్వర్ణ తులసీ దళార్చన, పిదప గోవింద రాజుల అలంకరణలో ఉన్న సింహాద్రి నాధునికి నిత్యకల్యాణం సేవలు నలభై జంటలు వీనుల విందుగా జరిపించారు. ఆలయ ఏఈఓ సూర్య భ్రమరాంబ, పర్యవేక్షకులు సునిల్ ఆధ్వర్యంలో వేదపండితుల వేద మంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాల నడుమ పూజలు చేశారు. కోటికల కుమార్ కిరణ్మయి దంపతులు స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, వారి అన్నదానం నిమిత్తం ఒక లక్షా నూట పదహారు రూపాయలు విరాళం అందించారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా భక్తులు శ్రీస్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

జిల్లా రెవెన్యూ అధికారిగా మోహన్ కుమార్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: విశాఖ జిల్లా రెవెన్యూ అధికారిగా కె.మోహన్ కుమార్ ఆదివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఎన్‌టీఆర్ జిల్లా రెవెన్యూ అధికారిగా ఉన్న కె.మోహన్ కుమార్‌ను విశాఖ జిల్లా రెవెన్యూ అధికారిగా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన ఆదివారం విశాఖ జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి నుండి బాధ్యతలు స్వీకరించారు. మోహన్ కుమార్‌కు కలెక్టరేట్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్ఎంఎస్ విభాగంలో అధిక ఉత్పత్తి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: స్టీల్‌ప్లాంట్ ఎస్ఎంఎస్ విభాగంలో అధిక ఉత్పత్తి సాధించిన కార్మికులకు ఉక్కు సీఎండీ అతుల్‌భట్ అభినందనలు తెలిపారు. మునుపటి అత్యధిక కన్వర్టర్ లైనింగ్ లైఫ్ 7847ని అధిగమించడమే కాకుండా మరింత ముందుకు దూసుకు వెళ్ళిందన్నారు. ఉక్కు తయారీ ప్రక్రియలో ఉన్న తీవ్ర ఉష్ణోగ్రతలు, రసాయన ప్రతిచర్యలకు వ్యతిరేకంగా ఇన్సులేషన్, రక్షణను అందించడం వలన ఉక్కు తయారీ కన్వర్టర్‌లలో కన్వర్టర్ లైనింగ్ చాలా ముఖ్యమైనదని అధికారులు పేర్కొన్నారు. ఉక్కు తయారీలో కన్వర్టర్ యొక్క సుదీర్ఘ లైనింగ్ ఖర్చును ఆదా చేయడంలో, మరింత ఉత్పాదకత సాధించడంలో, మెరుగైన భద్రతలో కూడా దోహద పడుతుందని తెలిపారు. అదనపు ఛార్జ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎకె బాగ్చీ కూడా సిబ్బందిని అభినందించారు.

హిందూ ధర్మాన్ని కాపాడాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: హిందూ ధర్మాన్ని కాపాడాల్సిన అవసరం హిందులపై ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోగ నగేష్ అన్నారు. మండలంలోని పాల్తేరు గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు ఆయన తండ్రి దేవవరపు లోవరాజు చారిటబుల్ ట్రస్ట్ పేరుతో గ్రామానికి చెందిన 50 మందిని ఉచితంగా కాశీ తీసుకెళ్లడం అభినంద నీయమన్నారు. ఈ సందర్భంగా రాంబాబును ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో దేవవరపు వెంకట్రావు, దేవవరపు రాము, దేవవరపు నరసింగరావు, కొమ్మిరెడ్డి రాము, అంజి, విశ్వనాధుని శివ, గోనెల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్ట్‌తో వెల్లువెత్తిన నిరసనలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు నేపథ్యంలో ముందస్తుగా పోలీసులు రెండో రోజైన ఆదివారం ఉదయం 5 గంటల నుంచి నాయకులను ఇళ్ల వద్ద నుండి తరలించి ఎంవీపీ, 3 టౌన్ పోలీసు స్టేషన్‌లో నిర్బంధించారు. ఈ అరెస్టను ఖండిస్తూ జోన్ 1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన్న రెడ్డి మాట్లాడుతూ ఇది కేవలం వైఎస్సార్ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి కక్ష పూరితమైన రాజకీయాలు చేసి నాయకులను ఇలా ఇబ్బంది పెట్టడం సరి కాదన్నారు. రాజకీయ నాయకులు ప్రభుత్వంలో చేరిన తరువాత విధాన పరమైన చర్యలు తీసుకోవాలే తప్ప నాయకుల వేధింపులకు పాల్పడడం దురదృష్టకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొట్టా వెంకట రమణ, బుగత సత్య నారాయణ, తెడ్డు రాజు, నారు గోపి, జి అప్పన్న, ముగడ వాసులను నిర్బంధించారు.

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: స్కిల్ డెవలప్మెంట్ కేసులో అన్ని నిరాధారమైన ఆరోపణలను చేస్తూ 2021 డిసెంబర్‌లో నమోద చేసిన ఎఫ్ ఐఆర్‌లో చంద్రబాబు నాయుడు పేరే లేదని, క్రిమినల్ మైండ్ సెట్ ఉన్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో కక్ష సాధింపు పాలన చేస్తున్నారని టీడీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన మండల సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. జగన్ ప్రభుత్వం చంద్రబాబును టార్గెట్ చేసిందన్నారు. సిఐడి అధికారులు వేసిన కేసులో ఏసీబీ కోర్టులో సుప్రీంకోర్టు సీనియర్ లాయర్ సిద్ధార్థ లోత్ర స్కిల్ డెవలప్మెంట్ కేసు రాజకీయ ప్రేరేతమైందని దీనిలో చంద్రబాబు నాయుడు ప్రమేయం ఏమిలేదని గతంలో ఈ కేసుకు సంబంధించి కోర్టు బెయిల్ ఇచ్చిందని ఎన్నికలు సమీపిస్తున్న వేళ గత ప్రభుత్వంలో అధికారులందరూ స్కిల్ డెవలప్మెంట్‌కు అజయ్ కల్లంరెడ్డి ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్నప్పుడు ఆమోదించారని, దీనికి ప్రేమచంద్రారెడ్డి నిధులు విడుదల చేశారని కుట్రలో భాగస్వామ్యం అయిన సిఐడి చీఫ్ సంజయ్, అనంతపురని డిఐజి రఘురాం రెడ్డి వీరందరూ కుట్రతోటే చంద్రబాబునాయుడును అరెస్టు చేశారని ఆరోపించారు. ఏసీబీ కోర్టు ఇచ్చే ఆదేశాలను బట్టి జిల్లా బందుకు పిలుపు ఇచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేకేవీఏ నారాయణరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, బోడి వెంకటరావు, కుప్పిలి జగన్, అండిబోయిన శేష, బొడ్డేడ మురళి, మల్ల గణేష్, మల్ల శివన్నారాయణ, బుద్ధ శ్రీను, విల్లూరి రమణబాబు, కాయల ప్రసన్న, కూరాకుల భారతి, బుద్ధ భువనేశ్వర్రావు, పొలిమేర నాయుడు, దూలం ప్రసాదు, గుర్రాల వాసు, కర్రి మల్లేశ్వరరావు, కడిమిశెట్టి నరసింగరావు, బుద్ధ విశ్వనాథం, జామి రాజు తదితరులు పాల్గొన్నారు. ఎన్ని అక్రమ కేసులు బనాయించినా నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకి వస్తారని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఓటమి భయంతోనే చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా అనకాపల్లి పట్టణంలో జరిగిన సామూహిక నిరాహార దీక్షలో పాల్గొన్న పీలా గోవింద సత్య నారాయణ అంతకుముందు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ళ సురేంద్ర, కొట్ని బాలాజీ, సబ్బవరపు గణేష్, ఉగ్గిన రమణ మూర్తి, గొంతిన శ్రీనివాసరావు,కొణతాల శ్రీనివాసరావు, జోగీ నాయుడు, పోలారపు త్రినాథ్, బొడ్డపూ ప్రసాద్, విష్ణు చౌదరి, సందిన సునీల్ కుమార్, పొలిమేర ఆనంద్, తలారి కాశీ నాయుడు, పైలా గోపీ, నిరంజన్ కుమార్, షేక్ బాబర్, బత్తుల రమేష్, ఎంపీటీసీ విజయ్, ఫణీంద్ర కుమార్, బొడ్డేడ శ్రీనివాసరావు, ర్యాలీ సత్య రమేష్ బాబు, పీలా శ్రీనివాస రావు, కర్రి నాయుడు, కరణం రమణ, తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌తో టీడీపీ నాయకులు నిరసన తెలిపారు. ఆదివారం మండల కేంద్రమైన అనంతగిరిలో అంబేద్కర్ బొమ్మ దగ్గర మండల పార్టీ అధ్యక్షులు బుజ్జి బాబు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న 24 పంచాయతీల గ్రామాల్లో ఉన్న కార్యకర్తలు, నాయకులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి, కార్యవర్గ సభ్యులు మొస్య జోగులు మాట్లాడుతూ ఇలాంటి అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, న్యాయం, ధర్మం కోసం తమ పార్టీ అధ్యక్షులు పని చేస్తారని, ఇలాంటి ఎన్ని కేసులు పెట్టినా ఎట్టి పరిస్థితుల్లో భయపడే మనుషులు టీడీపీ పార్టీలో లేరని, ప్రజల కోసం తమ పార్టీ పని చేస్తుందని, అక్రమంగా తమ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును సిఐడి పోలీసులు అరెస్టు చేశారని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్, నాయకులు బుజ్జి బాబు, ఆనంద్, జోగులు, లక్ష్మణ్, రంజిత్, అప్పారావు, సుందర్ రావు, శ్యామ్, జానకి, గురువులు, కృష్ణ, దోను, మహేష్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

యస్.రాయవరం: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు అరెస్టు నేపథ్యంలో టిడిపి నాయ కులు రిలే దీక్షలు చేశారు. ఆది వారం ఎస్.రాయ వరం తహశీల్దార్ కార్యాలయం ఎదు రుగా మండల టిడిపి ఆధ్వ ర్యంలో రిలే దీక్షలు చేశారు. ప్రభుత్వం కావాలని కక్ష సాధింపు చర్యలకు పాల్ప డుతుందని అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, టీడీపీ సీనియర్ నాయకులు ఎన్.వెంకటరాజు, గుర్రం రామకృష్ణ, పల్లెల బుజ్జి, తన్నీరు ఎరకయ్య తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా అరకు నియోజకవర్గంలో నియోజకవర్గం ఇన్చార్జి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షురాలు సికరి సుకుమారి ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం రాక్షస పాలన చేస్తుందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై అక్రమ అరెస్టులు చేసి రాక్షస ఆనందం పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెచ్చంగి కొండయ్య, లొట్టి చిన్ని, నారంజి ప్రసాద్, చల్లంగి రవి, బత్తిరి రామారావు, కొర్ర రాజారావు, సికరి వెంకటేష్, అబ్దుల్లా సుబ్బారావు, దన్ను తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల న్యాయ పోరాటానికి తరలిరండి

విశాలాంధ్ర - ఆనందపురం: అగ్రిగోల్డ్ బాధితుల న్యాయ పోరాటంలో భాగంగా ఈనెల 15వ తేదీన విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు అగ్రిగోల్డ్ ఏజెంట్స్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం ఆనందపురం కూడలిలో చలో విజయవాడ పోస్టర్‌ను విడుదల చేసారు. ఈ సందర్భంగా అగ్రిగోల్డ్ ఏజెంట్‌లు కోరాడ ఆదినారాయణ, సన్యాసిరావులు మాట్లాడుతూ రాష్ట్రంలో 32 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులు కష్టార్జితాన్ని అగ్రిగోల్డ్ గజ దొంగలు దోచుకున్నారన్నారు. వీరి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తానని మాట ఇచ్చి నేడు మడమ తిప్పారన్నారు. ఆనందపురం మండలంలో సుమారు పదివేల మంది బాధితులు ఉండగా సుమారు మూడు కోట్ల రూపాయలు పైన అగ్రిగోల్డ్‌లో పెట్టుబడులు పెట్టారని వీరందరూ సెప్టెంబర్ 15న విజయవాడలో జరుగు భారీ బహిరంగ సభకు హాజరు కావాలని కోరారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

విశాలాంధ్ర - జి.మాడుగుల: కుంబిడిసింగి పంచాయతీ అందాలేసింగి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన జియో సెల్ టవర్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద షార్ట్ సర్క్యూట్ కారణంగా గద్దెరాయి గ్రామానికి చెందిన గిరిజన రైతు వంతాల పద్మనాభంకు చెందిన దక్కిటెద్దు మృత్యువాత పడింది. విషయం తెలుసుకున్న ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జె.దీనబంధు ఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఎద్దు మృతికి గల కారణాలను బాధిత రైతు వంతాల పద్మనాభంను అడిగి తెలుసుకున్నారు. ఎద్దు విలువ 35 వేల రూపాయలు ఖరీదు ఉంటుందన్నారు. జియో సెల్ టవర్ ఏర్పాటు చేసినప్పుడు ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేస్తే ఈ ఘటన జరిగేది కాదన్నారు. టవర్ యాజమాన్యం నిర్లక్ష్యమే ఎద్దు మృతికి కారణం అన్నారు. ప్రభుత్వం నష్టపరిహారం 50 వేల రూపాయలు చెల్లించి ఆదుకోవాలని కోరారు.

గెస్ట్ లెక్చరర్ ఉద్యోగాలకు దరఖాస్తులు

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: జిల్లాలో వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులలో గెస్టు లెక్చరర్ పోస్టులు భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేసారు. అరకువ్యాలీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణితం 1, బోటనీ, షార్టు హాండ్ 1 పోస్టు, ముంచింగ్‌పుట్టు జూనియర్ కళాశాలలో గణితం 1, బోటనీ 1, దేవీపట్నంలో తెలుగు సబ్జెక్టు 1, రంపచోడవరం ఎంపిహెచ్ డబ్ల్యూ (ఎఫ్) 1, వి.ఆర్.పురంలో సివిక్స్ 1, చింతూరు ఫిజిక్స్ 1, కూనవరం తెలుగు 1, నెల్లిపాక తెలుగు 1, పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంగ్లం 1 పోస్టు, ఫిజిక్స్ 1, ఎంపిహెచ్‌డబ్ల్యూ (ఎఫ్) 2 పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ఎం.పి.హెచ్. డబ్ల్యూ పోస్టులకు బి ఎస్సీ నర్సింగ్ విద్యార్హతలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. అతిథి లెక్చరర్ ఉద్యోగాలకు పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈనెల 22వ తేదీలోగా పాడేరు ఐ.టి. డి. ఏ ప్రాజెక్టు అధికారి కార్యాలయానికి దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఈనెల 25వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని చెప్పారు. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేయాలని కోరారు.

ఆలయ నిర్మాణాలకు భూమి పూజ

విశాలాంధ్ర - పరవాడ: పరవాడ మండలం తానాం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న దుర్గమాంబ, మరిడిమాంబ అమ్మవార్ల ఆలయాలకు ఆదివారం భూమి పూజ చేశారు. సర్పంచ్ కన్నూరు దేవి వెంకటరమణ దంపతులు, పైలా కృష్ణారావు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపించారు. గ్రామస్తుల చిరకాల కోరిక అయిన ఈ గ్రామ దేవతల ఆలయాలు నిర్మాణం తమ హయాంలో జరగడం అదృష్టంగా భావిస్తున్నట్లు సర్పంచ్ దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పిన్నింటి సన్యాసిరావుకు డాక్టరేట్

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో బంటుపల్లి వారి గ్రామ పంచాయతీకి చెందిన డాక్టర్ పిన్నింటి సన్యాసిరావుకు డాక్టరేట్ లభించింది. బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగస్తులు, వినియోగదారులు ఆలోచన సరళపై చేసిన పరిశోధనకు గాను, కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగంలో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో స్నాతకోత్సవం 2023 సంవత్సరానికి సంబంధించి ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదుగా డాక్టరేట్‌ను అందుకున్నారు. మండలంలో మొదటిసారిగా ఆంధ్ర యూనివర్సిటీ నుండి బ్యాంకింగ్ రంగంలో డాక్టరేట్ పట్టా అందుకున్న మొదటి వ్యక్తిగా సన్యాసిరావు కావడం విశేషం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జిఎంఆర్ అధినేత గ్రంధి మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు అరెస్టు దారుణం

సీపీఐ మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు

విశాలాంధ్ర - ఎటపాక: టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌ను సీపీఐ ఎటపాక మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు ఖండించారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మాని రాష్ట్రంలో రోడ్లు, డ్రైనేజీలు లాంటి మౌలిక సదుపాయాలపై దృష్టి పెడితే బాగుంటుంది అన్నారు. ముఖ్యంగా ఇక్కడ పోలవరం నిర్వాసితులకు లక్షా పదిహేను వేలు ఇచ్చిన భూములకు 5 లక్షల పరిహారం ఇస్తామని హామీ ఇచ్చి 5 సంవత్సరాలు పూర్తవుతున్నా ఇంతవరకు సొమ్ము ఇవ్వలేదన్నారు.

పీహెచ్‌డీ పట్టా పొందిన విజయ్ ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయం 87, 88, 89, 90 ఉమ్మడి కాన్వకేషన్‌లో మల్లారపు పోతరాజు కుమారుడు డాక్టర్ మల్లారపు విజయ ప్రసాద్ పీహెచ్‌డీ పట్టా పొందారు. ఈయనకు వర్సిటీ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగంలో 2021లో ఏయూ డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా స్నాతకోత్సవ వేదికపై ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ప్రసాద్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్‌ను పలువురు పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

ఉత్సవాల నేపథ్యంలో పటిష్ట బందోబస్తు

విశాలాంధ్ర - మల్కాపురం: వినాయక చవితి ఉత్సవాలు, దసరా పండుగలు వస్తున్నందున పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్టు సీఐ జీడీ బాబు తెలిపారు. ఇప్పటి నుండే పక్కా ప్రణాళికను తయారు చేసి డీసీపీ ఆనంద్ రెడ్డి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పాత నేరస్తులైనటువంటి రౌడీషీటర్స్ లను సస్పెక్ట్ సీట్ హెూల్డర్స్‌ను పోలీస్ స్టేషన్‌నకు పిలిపించి వారిని బైండోవర్ చేయించడం జరుగుతుందన్నారు. మల్కాపురం ఏరియాలో ఎటువంటి అసాంఘిక శక్తులకు తావివ్వకుండా ప్రజలకు రక్షణ కల్పించడమే ప్రధాన ధ్యేయంగా పోలీస్ శాఖ పని చేస్తుందని అన్నారు. ఎవరికి ఏ సహాయం కావాలన్నా 9440796023కు సంప్రదించాలన్నారు.

రెండు ప్రభుత్వాలు ప్రజా దుర్వినియోగం చేశాయి

దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్

విశాలాంధ్ర – పాయకరావుపేట: చంద్రబాబు నాయుడు పరిపాలనలోనే కాకుండా, జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో కూడా కోట్లాది రూపాయలు ప్రజా ధనాన్ని దోచుకున్నారని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ ఆరోపించారు.

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అరెస్టు చేసే విధానంలో సీఐడి, సీఆర్‌పిసి నిబంధనలు పాటించలేదన్నారు.

రాష్ట్రంలో కమ్మ, రెడ్డి పార్టీల మధ్య రాజకీయ ఆధిపత్యం, అరాచక పాలన నడుస్తుందన్నారు. సర్కారు పెట్టిన కేసులు చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పుకోవాలన్నారు.

కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందని తెలిపారు. చంద్రబాబు నాయుడు అరెస్టు పట్ల తమ పార్టీ మద్దతు ఇవ్వదన్నారు. అలాగనీ ఖండిచడం లేదన్నారు. అరెస్టు చేసే విధానం చట్ట విరుద్ధమని కృష్ణస్వరూప్ తెలిపారు.

వైద్య శిబిరంలో 300 మందికి వైద్య సేవలు

విశాలాంధ్ర – దేవీ పట్నం: రామ కృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల రాజమండ్రి వారి ఆధ్వర్యంలో రంపచోడవరం శివారు సిరిగిండలపాడులో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక వైద్య శిభిరంలో సుమారు 95 మంది వైద్య సేవలు అందించినట్లు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో రామకృష్ణా మిషన్ మేనేజర్ స్వామీ రఘువీరనంద మహారాజ్ మెడికల్ క్యాంపులో పాల్గొని మెడికల్ క్యాంపు సేవలను పరిశీలించారు. డాక్టర్ గోలి వెంకట రామారావు, డా.కస్తూరి సుబ్రమణ్యం, డా. శ్రీకృష్ణ పాతూరి, డా.ప్రజ్ఞ డా.టి.వి.సుబ్బారావు, డా.రాయుడు శ్రీనివాస్, డా ఎస్.సంపత్ కుమార్, జి.యస్.ఎల్.డాక్టర్స్ పాల్గొని సుమారు 300మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు. అవసరం అయిన వారికి 95 మందికి రక్తపరీక్షలు, 09 మందికి థైరాయిడ్ పరీక్షలు ఎనిమిది మందికి ఇ.సి.జి లు ,24మందికి ఎక్స్ రే, లు , ఏడుగురికి ఫిజియథెరపీ లు చేసినట్లు స్వామీజి తెలిపారు. మరియు వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి వారిచే కంటి వైద్య శిబిరం నిర్వహించి 56మందికి కంటి పరీక్షలు

నిర్వహించి అవసరము అయిన వారికి 17మందికి కళ్లజోళ్లు ఏడుగురిని కంటి ఆపరేషన్లు నిమిత్తం వెమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రికి తరలించామన్నారు. రామ కృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్వామీజీ పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో క్యాంప్ కో – ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, వాలంటీర్స్ ఎల్. జి.బి.భగిరథ రాజు, ఉదయ్ కిరణ్, మంగి రెడ్డి, చంద్రం, చంద్ర శేఖర్, వాణి, గాధిరాజు, వెంకటలక్ష్మీ, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారిణి రమణిని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర – హుకుంపేట: అంధత్వాన్ని జయించి అంతర్జాతీయ క్రికెట్ పోటీల్లో సత్తా చాటిన గిరిజన యువతి వలసనైని రమణిని గిరిజన యువత ఆదర్శంగా తీసుకొని క్రీడారంగంలో గిరిజన యువత రాణించాలని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. ఆదివారం హుకుంపేట మండలం లోని మెరక చింత పంచాయితీ రంగసింగపాడు గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ నేపథ్యంలో ఇటీవలే ఇంగ్లాండ్‌లో జరిగిన అంధుల క్రికెట్ ప్రపంచ స్థాయి పోటీలలో భారత విజయంలో కీలక పాత్ర పోషించిన గిరిజన క్రీడాకారిణి వలసనైని రమణి ఇంటి వద్దకు చేరుకున్నారు. క్రీడారంగంలో అంతర్జాతీయ స్థాయి వరకు ఎదగడానికి గల కారణాలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమెతో మాట్లాడిన అనంతరం పూలదండలతో కప్పి ఘనంగా సన్మానించారు. ఆర్థిక ఖర్చుల నిమిత్తం కొంతమేర ఆర్థిక సహాయాన్ని అందించారు. అతనితో పాటు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు ఒంటూబు సామ్యూల్ కూడా కొంతమేర ఆర్థిక సాయం అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక గిరిజన పేద కుటుంబానికి చెందిన యువతి అందత్వక్రికెట్ పోటీలలో సత్తా చాటడం భారత్ ప్రజలు గిరిజనులు గర్వించదగ్గ విషయమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి గిరిజన జాతికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. తనకు ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా తమను సంప్రదిస్తే ఏ సమయంలోనైనా తప్పక అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మరియు అధికారులతో మాట్లాడి ప్రభుత్వం నుంచి రావల సిన సహాయాన్ని అందే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పాంగి సింహాచలం, జి సి ఎఫ్ మండల ఇన్చార్జ్ కె రామకృష్ణ, నాయకులు కొండబాబు,పద్మావతి ,ఆనంద్ ,బొంజుబాబు, సన్నిబాబు, శ్యామసుందర్ పాల్గొన్నారు.

చట్టం ఎవరికి చుట్టం కాదు...

విశాఖపట్నం వైసీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: చట్టం ఎవరికీ చుట్టం కాదని, ఎంతటి వారినైనా చట్టం దాని పని అది చేసుకుపోతుందని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విషయంలో రుజువైందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, డిసిసిబి చైర్మన్ కోలా గురువులు వ్యాఖ్యానించారు. ఈరోజు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ఏసీబీ కోర్టు విధించిన 14 రోజులు రిమాండ్‌కు సంబంధించి ఆయన పై విధంగా వ్యాఖ్యా నించారు. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలోనే తనను ఏమి చేయలేక పోయారని ... జగన్మోహన్ రెడ్డి ఏం చేయగలరన్న చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలకు నేటి కోర్టు తీర్పే ఓ గుణపాఠం అని అన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు యువతకు స్కిల్స్ నేర్పించలేదు కానీ.. తన స్కిల్స్‌తో

వ్యవస్థను మేనేజ్ చేశారన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ లో అరెస్టు అయిన చంద్రబాబునాయుడుని 14 రోజులపాటు రిమాండ్ నిమిత్తం రాజమండ్రి సెంటర్ జైల్ కి తరలించాలని జడ్జ్ ఆదేశాలను తాము స్వాగతిస్తున్నామన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం రద్దు

విశాలాంధ్ర – చింతపల్లి: కుడుముసారి గ్రామ పంచాయితీలో నేడు, రేపు జరగనున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అనివార్య కారణాల వలన రద్దయిందని స్థానిక ఎంపీడీవో ఆశాజ్యోతి తెలిపారు. సోమ, మంగళ వారాలలో జరుగవలసిన ఈ కార్యక్రమం అనివార్య కారణాల వలన రద్దు అయిందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని ఆమె కోరారు.

నేడు అనకాపల్లి జిల్లా బందుకు పిలుపు

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కు రిమాండ్ విధించడానికి నిరసనగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్త బంద్‌లకు పిలుపునిచ్చిన నేపథ్యంలో జిల్లా బందుకు జిల్లా పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ బందులో పార్టీ శ్రేణులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఇలా ఉండగా చంద్రబాబుకు రిమాండ్ విధించిన సందర్భంలో జగదీష్ ను పోలీసులు గృహ నిర్బంధం చేశారు.

పెందుర్తిలో ఐదేళ్ల బాలికపై లైంగిక దాడి

విశాలాంధ్ర – పెందుర్తి: పెందుర్తిలో అత్యంత కిరాతకమైన ఘటన చోటుచేసుకుంది. స్థానిక జె.ఎన్. ఎన్.యూ. ఆర్.ఎమ్..కాలనీలో 5 సంవత్సరాల మైనర్ బాలికపై అదేకాలనీకి చెందిన 18 సంవత్సరాల అభిషేక్ అలియాస్ నాని అనే యువకుడు లైంగిక దాడికి

పాల్పడినట్లు సిఐ శ్రీనివాసరావు తెలిపారు. బాధితురాలి తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. వైద్య పరీక్షలు నిమిత్తం బాధితురాలను కేజీహెచ్ కు తరలించామని, నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని సిఐ తెలియజేశారు

ఏయూ స్నాతకోత్సవంలో పీహెచ్‌డీ పట్టా పొందిన ఇందిర

విశాలాంధ్ర – విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయం 87, 88, 89, 90 ఉమ్మడి కాన్వకేషన్‌లో మల్లారపు పోతరాజు కుమార్తె డాక్టర్ విజయ సూర్య మణి మల్లారపు పీహెచ్‌డీ పట్టా పొందారు. ఈమెకు వర్సిటీ ఫిలాసఫీ, రిలీజియస్ స్టడీస్ విభాగం 2020లో ఏయూ డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా స్నాతకోత్సవ వేదికపై ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ఇందిర పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి

విశాలాంధ్ర – పెందుర్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు పెందుర్తిలో పెద్ద ఎత్తున నిరసన చేపట్టాయి. పెందుర్తిలోని పీలా కార్యాలయంలో వుయ్ స్టాండ్ విత్ సిబిఎన్, ప్ల – కార్డ్‌లతో చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలి, సైకో పోవాలి– సైకిల్ రావాలి, ఇదేమి రాజ్యం – దొంగల రాజ్యం, దోపిడి రాజ్యం అంటూ టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాధాలు చేశారు. కార్యక్రమంలో 96వ వార్డు ప్రెసిడెంట్ వేగి పరమేశ్వరరావు ,మండల పార్టీ అధ్యక్షులు కరక దేవుడు, పీలా జితేంద్ర, దాట్ల మధు, సుందర్రావు, రామకృష్ణ, అవగడ్డ అప్పలనాయుడు, నూకరాజు,ఆల్ల రమేష్, కిల్లి రమేష్, పెంటకోట రాజేంద్ర ప్రసాద్, రవి, హరగోపాల్, అప్పలరాజు, ఇరువాడ సర్పంచ్, గొలగాని సంతోష్ , తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాఖ సిటీ: తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గం ఇంచార్జి గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో పాడేరు లో ఓల్డ్ బస్సు అంబేద్కర్ సెంటర్‌లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసనగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సామూహిక నిరాహార దీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో అరకు పార్లమెంట్ మహిళా ప్రతినిధి డిప్పల వెంకటకుమారి మాట్లాడుతూ ఈ సామూహిక నిరాహార దీక్షలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపైన అక్రమంగా అరెస్టు చేయడం సరి కాదన్నారు. నాలుగున్నర ఏళ్లగా ఎక్కడ గిరిజన ప్రాంతంలో అభివృద్ధి జరగలేదన్నారు. పంచాయతీ నిధులు పూర్తిస్థాయి లో సర్పంచ్ లు ఖాతాల నుండి లాక్కున్నవారి పై ఎటువంటి కేసులు లేవు అన్నారు. వంజరి చిరంజీవి నాయుడు మాట్లాడుతూ ఆరు నెలలు లో ఎన్నికల అనంతరం టిడిపి అధికారంలోకి వస్తుందని, చంద్రబాబు నాయుడు పైన కేసులు తగదన్నారు. ఈ కార్యక్రమంలో జి. మాడుగుల మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి లకే రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు పాటి బింబాబు, గెమ్మెలి పంచాయతీ పార్టీ అధ్యక్షులు మాతే లక్ష్మణ్ రావు, క్లస్టర్ ఇంచార్జి వంజరి చిరంజీవి నాయుడు, సొమెలి రమణ బాబు, నితిన్, లోచలి వీర వెంకట సత్యనారాయణ, మండల ఆర్గనైజేషన్ కమిటీ కార్యదర్శి కొండపల్లి పిన్నయ్య, సీనియర్ నాయకులు తామర్భ గంతం దొర తదితరులు పాల్గొన్నారు.

చోడవరం: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చోడవరం మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.రాజు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఆదివారం సామూహిక రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో చీకటి రోజులు వచ్చాయన్నారు. రాష్ట్రానికి మంచి పనులు అందించిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అక్రమంగా కేసులో అరెస్టు చేయడం దారుణమైన, హేయమైన చర్యన్నారు. పోలీసులు సిఐడి అధికారులు ముఖ్యమంత్రి కళ్ళలో

ఆనందం చూడడానికి పనిచేస్తున్నారే.. తప్ప ప్రజా సేవ చేయడానికి పని చేయట్లేదన్నారు. వీరందరికీ రాబోయే రోజుల్లో బుద్ధి చెప్తామన్నారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వం అని దాన్ని ఎవరు అడ్డుకోలేరని, వచ్చిన తర్వాత ఇటువంటి వారందరి పైనా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలన్న ఈ సైకో ప్రభుత్వం పోవాలని సైకిల్ రావాలని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడిని మనందరం ఎన్నుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టు అయిన వెంటనే ఆరుగురు గుండెపోటుతో మరణించారని వారందరికీ సంతాపంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎం.పి.పి. గూనూరు పెదబాబు, ఏ.ఎం.సి. మాజీ అధ్యక్షుడు పూతి కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకును అరెస్టు చేయడం పట్ల టిడిపి నాయకులు తీవ్ర నిరసనలు వ్యక్తం చేశారు. పట్టణంలో టెంట్ వేసుకొని, నల్ల బాడ్జీలు ధరించి నిరసన దీక్షలు చేపట్టారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, మల్లపురెడ్డి రమాకుమారి, బొంది కాశీవిశ్వనాద్, పల్లా విలియంకేరి, చింతలపు ప్రదీప్, జూరెడ్డి ప్రసాద్, గారా కృష్ణప్రసాద్, గుల్లా నాగరాజు, వేములపూడి అప్పారావు, రాజాన ఆది, ఏడిద సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం: చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం మండలంలో ఆదివారం నిరాహార దీక్ష చేయడం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అక్రమ అరెస్టులకు స్వస్తి పలికి నిబద్ధతతో పని చేస్తే బాగుంటుందన్నారు. లేనిచో వచ్చే 2024 ఎన్నికలలో ఈ దుర్మార్గపు ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు వ్యతిరేకంగా తీర్పు ఇవ్వడం ఖాయమని వారు హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బెయిల్ మీద బయటికి వస్తారని, ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది ఇది నిజంఅంటూ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇప్పుడు అధికార పక్షంలో ఉన్న ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను,ఎంపీలను, మంత్రులను,ఎవరిని వదిలి పెట్టే ప్రసక్తి లేదు అని యువగళం పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి యువ నేత నారా లోకేష్ బాబు ఎర్ర పుస్తకంలో రాసి ఉన్నారనీ గుర్తు చేశారు. ఈ నిరాహార దీక్షకు సీపీఎం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ దీక్షలో పాల్గొనడం జరిగింది. వారికి తెలుగుదేశం పార్టీ మండల కమిటీ తరఫున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ నాయకులు, జడ్పిటిసి, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, మాజీ జడ్పిటిసిలు, రాష్ట్ర అనుబంధం కమిటీ సభ్యులు, అరకు పార్లమెంటు సభ్యులు, నియోజకవర్గ అనుబంధం సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి, ఎంపీపీ, సర్పంచులు, జిల్లా నాయకులు, మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

చింతపల్లి: నైపుణ్య శిక్షణ అభివృద్ధి సంస్థ (స్కిల్ డెవలప్మెంట్) కుంభ కోణం పేరుతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు ను విడుదల చేసేంతవరకు తమ నిరసన ఆగదని ఆ పార్టీ అరకు పార్లమెంటు కార్యనిర్వహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావులు అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆ పార్టీ శ్రేణులతో కలిసి ఆదివారం మండల కేంద్రంలో నిరసన కార్య క్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వైకాపా ప్రభుత్వానికి, జగన్మోహన్ రెడ్డి నిరంకుశ నిర్ణయాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలలో వైకాపా ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వారు జోస్యం చెప్పారు. ఇంటికి పంపించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఈ కార్యక్రమంలో తెదేపా అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, స్థానిక పంచాయతీ నాలుగో వార్డ్ సభ్యురాలు రీమల ఝాన్సీ రాణి, మండల ఉపాధ్యక్షుడు అంద్రాబు లక్ష్మణ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్, షేక్ ఖాసిం వల్లి, దూరి రామకృష్ణ, షేక్ ఉమర్, సేవ ఈశ్వరమ్మ, గంగరాజు, కోటి, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటవురట్ల: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అక్రమంగా పెట్టిన కేసులకు నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆదివారం పలు రూపాల్లో నిరసనలు తెలియజేశారు. జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు, మండల తెదేపా అధ్యక్షులు జానకి శ్రీనివాసరావు లను పోలీసులు గృహనిర్బంధం చేశారు. స్థానిక బస్ స్టాప్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరుకొని నిరాహార దీక్ష చేపట్టారు. ఉదయం నుండి సాయంకాలం వరకు కోర్టు తీర్పు కొరకు ఎదురుచూసిన తెదేపా నాయకులు చంద్రబాబు నాయుడును రిమాండ్ తరలింపునకు కోర్టు ఆదేశాలు ఇవ్వడంతో శ్రేణులు ఒక్కసారిగా డీల పడ్డారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలియజేశారు. ఎస్సై నారాయణరావు ఆధ్వర్యంలో పోలీసులు ఉదయం నుండి నిరాహార దీక్ష శిబిరం వద్ద బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు జానకి శ్రీనివాస్ రావు, పీవీ సూర్యరావు, తిరుమలరావు, సుంకర బాబ్జి, సూర్య ప్రకాష్, పినపాత్రుని బాబ్జి, కసిరెడ్డి ఏసు, బోడపాలెం సత్తిబాబు, రామకృష్ణ, బత్తుల అప్పారావు, నంబారు రాంబాబు, మాణిక్యం, శ్రీను, లావరాజు పాల్గొన్నారు.

వి.మాడుగుల: టిడిపి అధిష్టానం పిలుపు మేరకు చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా మాడుగుల పార్టీ కార్యాలయంలో నిరాహారదీక్ష కార్యక్రమం చేపట్టేందుకు వెళ్తున్న టిడిపి నేత పైలా ప్రసాదరావు, ఇతర నేతలను పోలీసులు నిర్బంధం చేసేందుకు ప్రయత్నించారు. ఈ సంధర్భంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులకు, పైలాకు మధ్య వాగ్వాదం జరిగింది. శాంతియుతంగా నిరసన చేసేందుకు కూడా అనుమతించకపోవడంపై ..పోలీసులు తీరు పట్ల విరుచుకుపడ్డారు..దీంతో పోలీసులు వెనక్కి తగ్గగా ..టిడిపి నేతలు మాడుగుల పార్టీ కార్యాలయంలో నిరాహారదీక్ష చేపట్టారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ చంద్రబాబును తక్షణమే విడుదల చేయకపోతే ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు గృహాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు,రైవాడ మాజీ సర్పంచ్ చల్లా నానాజీ,మాడుగుల టౌన్ టీడీపీ పార్టీ అధ్యక్షులు రంజిత్ వర్మ, క్లస్టర్ ఇంచార్జి పుప్పాల రమేష్,పల్లెల రాము, బందారు నరసింహ నాయుడు, మరువాడ ఈశ్వరరావు, లెక్కల కాశిబాబు, బడ్డేటి నాయుడు, అప్పాన రమణ, అప్పాన భాస్కర రావు, జల్లి సూర్య ప్రకాశ రావు, పేలూరి రాము, త్రినాథ్ రాపేటి జోగినాయుడు, ఎల్లపు రాము, దాడి రామలక్ష్మణ్‌రావు, కాళ్ల నర్సింగరాజు, వెలగల పైడం నాయుడు, బడ్డు అక్కునాయుడు, గొర్లి గణేష్, గర్రెడ్డి కొండలరావు అధిక సంఖ్యలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాకవరపాలెం: మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మాకవరపాలెం మండలం టీడీపీ నాయకులు టీడీపీ శ్రేణులు సామూహిక నిరాహార దీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అవలంభిస్తున్న నియంత్రత్వ పాలనకు వ్యతిరేకంగా టీడీపీ శ్రేణులు సంఘీభావం తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆర్‌వై.పాత్రుడు, అల్లు రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం: ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైసీపీ కుట్ర లో బాగంగా చంద్రబాబు నాయుడు అరెస్ట్ కు వైసీపీ ప్రభుత్వం సిగ్గుమాలిన చర్యకు దిగజారిందని దేవీ పట్నం మండల టిడిపి అధ్యక్షుడు మరిసెట్ల వెంకటేశ్వరరావు ఆరోపించారు. చంద్రబాబు నాయుడుకు పెరుగుతున్న ప్రజాదరణ చూడలేక ఎక్కడ చంద్రబాబు నాయుడు తమ ఇమేజ్ ను పెంచుకుని పూర్వ వైభవం సంపాదించుకుంటారు అని తమ అధికారాన్ని

పణంగా పెట్టి అరెస్ట్ చేయించారని ఎద్దేవా చేసారు. 14 సంవత్సరాల రాజకీయ అనుభవంతో మకుటం లేని నేతగా ఎదిగిన చంద్రబాబు నాయుడు పై వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొత్తపల్లి అన్నారం మధుసూదన రావు మాగాపు బాబురావు గోళ్ళ చంటి బాబు ఈరేటు బ్రహ్మాజీ తైలం గంగాధర్ తదితరుల పాల్గొన్నారు.

ఎటపాక : చంద్ర బాబు రిమాన్డ్ కి నిరసన గా కొవ్వొతులతో నిరసన తెలిపారు. ఎటపాక మండలం తోటపల్లి లో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో కొవ్వతులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ కక్ష్య సాధింపుతో చేసిన అరెస్టును ఖండిస్తున్నమ్మన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న తమ అధినేత గొంతు నొక్కేందుకే ఇలా చేసారని మండి పడ్డారు. ఈ కార్యక్రమం లో ఎంపిటీసీ మల్లయ్య, నలాజాల మధు మోసం రాజులూ, పూసం రాఘవయ్య పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ ఊసేది

నిరుద్యోగ జేపీసీ ఉత్తరాంధ్ర అధ్యక్షుడు పుల్లేటి గణేష్

విశాలాంధ్ర – వి.మాడుగుల: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టీచర్ ఉద్యోగాలు భర్తీ ఊసే మరిచిందని నిరుద్యోగ జేపీసీ ఉత్తరాంధ్ర అధ్యక్షుడు పుల్లేటి గణేష్ అన్నారు. అధికారంలోకి రాకముందు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, మెగా డీఎస్సీ ఇస్తామని వాగ్దానాలు చేసి డీఎస్సీ నోటిఫికేషన్ భర్తీ చేయకుండా ఇప్పటివరకు వివిధ కారణాలు చెప్పి తప్పించుకున్నారన్నారు. 2023 సెప్టెంబర్ 5 టీచర్ దినోత్సవం సందర్భంగా డీఎస్సీ అభ్యర్థులకు గుడ్ న్యూస్ చెప్తామని గతంలో చెప్పిన విద్యాశాఖ మంత్రి టీచర్స్ డే గడిచి వారం రోజులు అవుతున్న సరే డీఎస్సీ ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ గురించి మరిచిపోయారని, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి డీఎస్సీ ఉద్యోగార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని నిరుద్యోగుల జ్వాలాగ్నికి ప్రభుత్వాలు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి నిరుద్యోగులు అందరూ ఏకం కావాలని మన హక్కుల కోసం పోరాడాలని ఎటువంటి

త్యాగానికైనా సిద్ధంగా ఉండాలని, డీఎస్సీ నోటిఫికేషన్ తో పాటు ఆంధ్రప్రదేశ్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల వెంటనే భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పర్యావరణ హిత విశాఖే లక్ష్యం : ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాలాంధ్ర - మధురవాడ : ప్లాస్టిక్ రహిత ఉత్పత్తులను ప్రోత్సాహం కల్పిస్తూ పర్యావరణ హిత విశాఖ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానానికి పృధ్వీబయో ప్లాస్టిక్ ప్లాంట్ తో నాంది పలికింది అని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. డిఆర్‌డిఓ సహకారంతో పృధ్వీ బయో ప్లాస్టిక్ ప్లాంట్ను ఆదివారం నగర మేయర్ హరి వెంకట కుమారి, కంపెనీ సీఈఓ. వి.పేరప్రసాద్‌తో కలిసి ఆయన మధురవాడ జోన్ 5వ వార్డు పాత పరదేశి పాలెంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విశాఖ లో ఇప్పటికే ప్లాస్టిక్ ను నివారించడానికి అనేక కార్యక్రమాలు చేస్తున్నామని, వాటి ఫలితంగా అనేక అవార్డులు కూడా సాధించామని గుర్తు చేశారు. పర్యా వరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని, నగరంలో ఇప్పటికీ కొన్ని వేల టన్నులు చెత్త పేరుకు పోతుందని, దానిని తొలగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక యంత్రాలను దిగుమతి చేసేందుకు సిద్దంగా ఉందని, తద్వారా వ్యర్థాలు క్లీనింగ్ చేసేందుకు ఎంతగానో ఉపయోగ పడు తుందన్నారు. రాష్ట్రంలోని నగరాలను ప్లాస్టిక్ రహిత నగరాలుగా తీర్చి దిద్దేందుకు రాష్ట్ర వ్యాప్తంగా డిఆర్‌డిఓ సహకారంతో మరిన్ని ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ ప్రాజెక్టు డైరెక్టర్, సైంటిస్ట్ ఎఫ్కే వీరబ్రహ్మం, మాజీ డిపార్ట్మెంట్ దోరబాబు, 5వ వార్డ్ మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతరావు, స్థానిక నాయకులు ప్లాంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతతో మహిళా మనోవికాస్ గిన్నిస్ రికార్డ్

క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సెక్రెటరీ రేణుక రాణి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : మహిళా సాధికారత, మహిళాభ్యుదయమే ధ్యేయంగా మహిళలకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో మహిళా మనోవికాస్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సెక్రెటరీ రేణుక రాణి కొనియాడారు. మహిళా మనోవికాస్ వ్యవసా పకురాలు సూరిబట్ల మాధవి బృందం వరల్డ్ లో ప్రప్రధమంగా అత్యధిక సంఖ్యలో క్రోచెట్ పోంచోస్ లను తయ్యారు చేసి గిన్నిస్ రికార్డ్ సాధించిన సందర్భంగా అక్కయ్యపాలెం లో ఓ ఫంక్షన్ హాల్ లో క్రోచెట్ పోంచో ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా, ఛాంబర్ అఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అఫ్ విశాఖపట్నం అధ్యక్షులు జీజ వాల్సరాజ్, ప్రముఖ న్యూట్రిషన్ ఉషారాజు ప్రత్యేక అతిధులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిన్నిస్ రికార్డ్ సాధించిన టీంను అభినందించారు. అనంతరం వీటిని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లండన్ ప్రతినిధి స్వప్నిల్ డంగారికర్ పరిశీలించి రికార్డ్ను ధ్రువీకరించి, మాధవికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ధ్రువీకరణపత్రం అందించి మహిళా మనోవికాస్ బృందానికి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా స్వప్నిల్ డంగారికర్ మాట్లాడుతూ రికార్డు కోసం 1500 తయారు చేయాల్సి ఉండగా, 2719 పోంచోస్ తయారు చేసి సరికొత్త రికార్డ్‌ను సొంతం చేసుకున్నరన్నారు. గత ఏడాది రికార్డ్ కూడా మహిళా మనోవికాసే సాధించిందని చెప్పారు. సంస్థ వ్యవస్థాపకురాలు సూరిబట్ల మాధవి మాట్లాడుతూ ఈ విజయంలో 8 ఏళ్ళ చిన్నారి నుంచి 80 ఏళ్ళ మహిళలు కూడా ఉన్నారన్నారు. మహిళల్లో ఉన్న కళలను వెలికితీసి వారికి గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యం తోనే ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. దేశవిదేశాలలో ఉన్న 250 మంది మహిళల సహకారంతో ఈ గిన్నిస్ రికార్డ్ సాధించమని మాధవి పేర్కొన్నారు. ఇది తనకు వ్యక్తిగతంగా 7వ గిన్నిస్ రికార్డ్ కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

రేవతి లేడీస్ బొటిక్ కంప్యూటర్ ఎంబ్రాయిడరీ ప్రారంభోత్సం

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 92 వ వార్డు ఇందిరానగర్ లో రేవతి లేడీస్ బొటిక్ కంప్యూటర్ ఎంబ్రాయిడరీ షాపును జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో 92 వ వార్డు అధ్యక్షులు జి. అప్పలస్వామి నాయుడు, సుందర్, కడిమి రామకృష్ణ, మార్కండేయ రాజశేఖర్, అనిల్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ఆర్ పి లు విల్లా లక్ష్మి, ఆళ్ల కృష్ణవేణి, మహిళలు పాల్గొన్నారు.

విశాఖ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ అకాల మరణం

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ ఉమ్మడి విశాఖ పట్నం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, సబ్బవరం మండల జెడ్.పి.టి.సి సభ్యులు తుంపాల అప్పారావు గోపాలపట్నం బెహరా ఆసుపత్రిలో అకాల మరణం చెందారు. ఆయన మరణాని వైక్సాపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు దిగ్భ్రాంతి కి లోనయ్యారు. ఆయన మరణ వార్త తట్టుకునే శక్తిని,మనోధర్యాన్ని ఆకుటుంబానికి ఇవ్వాలని ఆభగవంతుని ప్రార్ధిస్తున్నామని నాయకులు అంటున్నారు.

మిత్రుని జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర - మునగపాక : మండలంలోని మూలపేట గ్రామంలో కొన్ని రోజుల క్రితం మొల్లేటి శంకర్ గణేష్ పాము కాటుకు గురై మృతి చెందిన విషయం అందరికీ తెలిసినద్దే అతని జ్ఞాపకార్థం, గణేశ్ కి క్రికెట్ అంటే చాలా ఇష్టమని ఆదివారం గ్రామంలో యువత అందరూ కూడా డబ్బులు కూడుకుని, మూలపేట యువత ఆధ్వర్యం లో మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. సుమారు 15 గ్రామాలు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. 1వ బహుమతి - 10000, 2 వ బహుమతి -5000 3 వ బహుమతి - 3000 నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ యువజన నాయకులు బోద్దేడ లిల్లీ, మరియు గణేశ్ కుటుంబ సభ్యులు, తండ్రి మొల్లేటి పరమేష్, బాబాయి మొల్లేటి సంతోష్ మరియు గ్రామ పెద్దలు మరియు మూలపేట యువత ఇతర గ్రామాలు యువత పాల్గొన్నారు

నూతన దంపతులకు మొక్కలు పంపిణీ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : చల్లా త్రినాథ్, సత్యల వివాహం సందర్భంగా హరిత సమగ్ర గ్రామీణాభివృద్ధి సంఘం (హర్డ్స్) ఆధ్వర్యంలో స్థానిక కళ్యాణమండపం వద్ద నూట ఎనభై పూల, ఫలసాయ మొక్కలను ఉచితంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమాన్ని జియో వ్యవస్థా పకుడు బి.రామకృష్ణ, విజయలక్ష్మి దంపతులు ప్రారంభించారు.

శేషుపాలెం గ్రామానికి కల్వర్టు నిర్మించండి

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలంలో శొంఠ్యము పంచాయతీ లో ఉన్న శేసుపాలెం గ్రామం గత 30 ఏళ్ల నుండి అభివృద్ధి లేక అలానే ఉంది కనీసం ఆ గ్రామానికి వెళ్లాలంటే కల్వర్టు కూడా లేదు , సుమారు 50 కుటుంబాలు జీవనం గడుపుతున్నారు గత 30 ఏళ్ల నుండి అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితి వర్షం వచ్చిందంటే ఆ ప్రజలకు తలనొప్పి పెద్ద చెరువు నుండే వచ్చే వాగు ను దాటేందుకు ఒక చిన్న కల్వర్టు నిర్మించమని ప్రభుత్వానికి అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ప్రతిఫలం లేకపోయిందని చివరకు ఆ గ్రామంలో నిర్మించుకున్న ఇల్లులు వదులుకొని హైవేకు దగ్గరగా వచ్చి అద్దెనివాసాల్లో గ్రామ ప్రజలు జీవనం గడుపుతున్నారు అంతేకాకుండా కనీస వసతులు రోడ్లు మరమ్మత్తులు కూడా చేయకుండా కొన్ని రోజుల క్రితం అక్కడ ఉన్న విద్యుత్ సప్లై ని కూడా సంబంధిత అధికారులు నిలిపివేశారు వెంటనే ఆ గ్రామానికి కల్వర్టు నిర్మించి ప్రజలకు నిత్యవసరాలు అయిన రోడ్లు విద్యుత్ మంచినీళ్లు అందించమని శేసుపాలెం ప్రజలు జనసేన నాయకులు కోరుకొండ మూర్తి తదితరులు డిమాండ్ చేస్తున్నారు.

మిషన్ ఇంద్ర ధనుష్ టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - బెలగాం : మిషన్ ఇంద్ర ధనుష్ టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. ఈ సోమవారం నుండి శనివారం వరకు జిల్లా వ్యాప్తంగా జరగబోయే మిషన్ ఇంద్ర ధనుష్ రెండో దశ టీకా కార్యక్రమానికి సంబందించిన ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఐదేళ్ళ లోపు పిల్లలు, గర్భిణీలకు నిరోధక టీకాలు వైద్య సిబ్బంది వేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా షెడ్యూల్ ప్రకారం గతంలో ఏవైనా కారణాల వల్ల టీకా వేయబడని పిల్లలను సర్వేలో గుర్తించి ప్రస్తుత కార్యక్రమంలో టీకా పూర్తి చేస్తారన్నారు. వీరితో పాటుగా ఈ వారంలో షెడ్యూలు ప్రకారం టీకా అర్హులు కూడా ఉంటారన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా లో ఉన్న 37 పిహెచ్సిలు,5 పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో 560 టీకా కేంద్రాల్లో 1,332 మంది పిల్లలకు, 339 మంది గర్భిణీలకు వైద్య సిబ్బంది టీకా వేయనున్నారని తెలిపారు. టీకా పూర్తి చేసిన వివరాలన్నీ కొత్తగా చేర్చిన యూవిన్ పోర్టల్ లో ఆన్లైన్ నమోదు చేస్తారని, ఈ విధానం ద్వారా సచివాలయం పరిధిలోనే టీకా ధృవ పత్రాన్ని పొందే వీలుంటుందని తెలిపారు. ఇప్పటికే మొదట దశ ఆగస్ట్ నెలలో పూర్తయ్యిందని, ప్రస్తుతం రెండో దశ అని, అక్టోబర్ నెలలో మూడో దశ ఉంటుందని తెలిపారు. టీకా నిర్వహణను బలోపేతం చేసే దిశగా, తట్టు, రుబెల్లా తదితర వ్యాధుల పూర్తి స్థాయి నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మిషన్ ఇంద్ర ధనుష్ టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మీడియా ద్వారా కోరారు.

ముత్యాల సతీష్ పర్యవేక్షణలో విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - అచ్చుతాపురం : తన తండ్రి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల పై అవగాహన కల్పనలో భాగంగా ముత్యాల వెంకటేశ్వరావు (ఎం.వి.ఆర్) తనయుడు ముత్యాల సతీష్(సంజూ బాబు) పర్యవేక్షణలో జిల్లాలోని పలు నియోజవర్గాల్లో సుడిగాలి పర్యటనలు నిర్వ హిస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం ఎలమంచిలి నియోజవర్గం పరిధి అచ్యుతాపురం మండలంకు చెందిన పూడి గ్రామంలో ముత్యాల సతీష్ స్థానిక మహిళలను, యువకులను, పెద్దలను కలిశారు. అదేవిధంగా స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి సంఘ పెద్దలను కూడా కలవడం జరిగింది. ప్రజలకు ఏవిధమైన పనులు చేస్తున్నారు, వాటి కొరకు ఆయన తీసుకుంటున్న చర్యలు వాటి కోసం ముత్యాల సతీష్ బాబు వారందరికీ వివరించారు. అంతే కాకుండా, ఉచిత తీర్థ యాత్ర బస్సు లు ఏర్పాట్లు అనారోగ్యాలకు గురైన వారికి ఉపయోగపడే ఉచిత అంబులెన్స్ సేవలు కోసం ఆయన తెలియజేశారు. త్వరలోనే రాజకీయ రంగ ప్రవేశం చేయనున్న తన తండ్రి ముత్యాల వెంకటేశ్వరావు (ఎంవిఆర్)ను అందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ ట్రస్ట్ సభ్యులు, సంజూ బాబు టీం సభ్యులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారాచంద్రబాబు నాయుడుపై వేధింపులు ఆపాలి

విశాలాంధ్ర - పెదగంట్యాడ : మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారాచంద్రబాబు నాయుడు గారు పై వేధింపులు ఆపాలని వెంటనే విడుదల చేయాలని కోరుతూ శ్రామిక సంఘం టియన్‌టియుసి కార్యాలయంలో నోటి బ్లాక్ రిబ్బన్‌తో మౌననిరసన ప్రధాన కార్యదర్శి బొడ్డు పైడి రాజు తెలిపారు. ప్రాథమిక హక్కులను భంగం కలగకుండా ప్రజాస్వామ్య వ్యవస్థ లో పాలన ఉండాల, డాక్టర్ అంబేద్కర్ గారు రాజ్యాంగం కల్పించిన హక్కులు ఉల్లంఘించి, వ్యవస్థ లను కలుషితం చేయకుండా కాపాడే బాధ్యత కేంద్ర ప్రభుత్వం కలుగజేసుకొని వెంటనే శ్రీ చంద్రబాబు గారి ని భేషరతుగా విడుదల చేయాలని శ్రామిక సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ నిరసనలో కరణం సత్యారావు యమ్ కోటేశ్వర రెడ్డి యమ్ అప్పారావు కె.సురేష్ కుమార్ రమణ కె.వేణు గోపాల్‌రెడ్డికె బాలయోగి పి. పెంటారావు పాల్గొన్నారు.

చంద్రయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ధనలక్ష్మి

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలం, శరభవరం గ్రామంలో స్వాతంత్ర్య సమర యోధులు శ్రీ ద్వారబందాల చంద్రయ్య దొర గారి విగ్రహాన్ని ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ మన గిరిజన ప్రాంతంలో బ్రిటిష్ వారి బారి నుండి గిరిజ నులను ఆదుకొని, వారికి అండగా నిలిచి ఎదురొడ్డి పితూరిలను నడిపిన మహనీయులలో శ్రీ ద్వారబందాల చంద్రయ్య ఒకరన్నారు. ఇలాంటి సమర యోధుల చరిత్రను వెలుగులోకి తీసుకుని రావడంలో మన ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ఆయన జీవితం భావితరాల వారికి స్ఫూర్తి తెలిపారు. అనంతరం చంద్రయ్య దొర వంశస్తులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ వడుగుల జ్యోతి, మండల కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, అల్లూరి సమితి రాష్ట్ర అధ్యక్షుడు పదాల వీరభద్రరావు, పలు సర్పంచులు, ఎంపీటీసిలు, నాయకులు పాల్గొన్నారు.

కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

విశాలాంధ్ర - గజపతినగరం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్టు చేసినందుకు ఆదివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ కార్యాలయం ఆవరణలో పార్టీ శ్రేణులతో నిరాహార దీక్ష శిబిరం లో పాల్గొన్నారు ఈ నిరాహార దీక్ష లో పార్టీ నాయకులు లంక సత్యనారాయణ లంక చిన్నమనాయుడు అరుణ మజ్జి గోవింద బోను గోవింద కర్రీ సత్యనారాయణ విన్నింటి లక్ష్మునాయుడు కర్రీ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని అసలు ఏం చేయాలనుకుంటున్నారు : లీగల్ అడ్వైజర్ కిలో రాజన్

విశాలాంధ్ర - జి.మాడుగుల : ప్రజాస్వామ్యాన్ని అసలు ఏం చేయాలను కుంటున్నారు,,, మా అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు వారహీ యాత్ర షెడ్యూల్ కోసం పార్టీ ఆఫీసులో వెళ్తుంటే ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదు, అని లీగల్ అడ్వైజర్ కిలో రాజన్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజా స్వామ్యాన్ని కూని చేయడమే, భారతదేశంలో పౌరుడు తన పని తాను స్వేచ్ఛగా చేసుకునేటటు వంటి అధికారం లేకుండా పోతుంది, భారత రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను సైతం భంగం కలిగిస్తున్నారు, ఇదేం గోరమైన సామ్రాజ్యం,, ప్రజాస్వామ్యవాదులు, ఇటువంటి దుశ్చర్యను తీవ్రంగా ఖండించాలి,, నీతి నిజాయితీపరుడైనటు వంటి కళ్యాణ్ గారిపై అక్కసు చూపించడం పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధం, రాజ్యాంగ ఉల్లంఘన, శాంతి భద్రతలను కాపాడాల్సిన ఈనాటి పోలీసు వ్యవస్థ ప్రభుత్వానికి ఏజెంట్గా పని చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఇలాంటి చర్యలు పాల్గొనడం విడ్డూరం, ఈ పాలక ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు చూస్తుంటే రాక్షస పాలన అంటే ఇదేనేమోననిపిస్తుంది ప్రతి విషయాన్ని పక్క దోవ పట్టించి అసలు సమస్యలను గాలికొదిలేసి అనవసర విషయాలను మసిపూసి మారేడు కాయ చేసి వాపును చూసి బలం అనుకుని భావించుకోవడం ప్రభుత్వం యొక్క అవివేకం,, రాష్ట్ర భవిష్యత్తు కోసం సుపరిపాలన కోసం భావితరాల భవిష్యత్తు కోసం త్యాగం కి సిద్ధమై ప్రజల మధ్య వచ్చి పనిచేస్తున్నటువంటి మా అధినేత పవన్ కళ్యాణ్ గారిపై , అసూయ పెట్టుకుని తన విలువైన సమయాన్ని వృధా చేసి, ప్రజాస్వామ్యానికి అటు దేశ భద్రతకు విఘాతం కలిగించేలా చర్యలు పూనుకోవడం విడ్డూరం, ఇటువంటి చర్యల వలన రాష్ట్ర ప్రజలకు జనసేన ని అభిమానులకు జన సైనికులకు వీర మహిళలకు, ఇంకా మనో ధైర్యాన్నికలిగించడమే అనే సంగతిని పాలక ప్రభుత్వాలు మర్చి పోకూడదు,, మా జనసేనని ఏం చేసినా చట్టానికి రాజ్యాంగానికి వ్యవస్థకు శాంతి భద్రతలకు లోబడే గౌరవప్రదమైన నిర్ణయం తీసుకుంటారు తద్వారా కార్యక్రమాలు జరపడానికి సిద్ధమవుతారు, అలాంటి మహా గొప్ప వ్యక్తిని చెడు ఆరోపణలు చేసి ఇబ్బంది పెట్టడం సరికాదు, ఆయన వెనకాల రాష్ట్ర ప్రజలు ఉన్నారు మహిళలు ఉన్నారు అన్న విషయాన్ని మర్చిపోవద్దని పాలక ప్రభుత్వానికి అటు పోలీసు వ్యవస్థకి గుర్తు చేస్తున్నాం, మాకు పోలీసు వ్యవస్థ అంటే అపారమైన గౌరవం ఉంది చట్టాన్ని గౌరవిస్తాం,,, ఒక దేశంలో రాజు ఉన్నాడు అంటే ఆ రాజు మరొక దేశం వెళ్లే టప్పుడు దేశ ప్రజలు క్షేమంగా ఉండాలని కోరుకునే వెళ్తారు కానీ తన దేశానికి అల్లరి సృష్టించే పరాయి దేశానికి వెళ్లరు, తన దేశానికి శాంతి భద్రతకులకు విఘాతం కలిగిస్తూ అల్లర్లు జరుగుతూ ఉంటే పరాయి దేశానికి వెళ్లి ఆనందించే మొట్టమొదటి రాజును ఈరోజు మనం చూస్తున్నాం. ఈ కార్యక్రమంలో. జీ.మాడుగుల మండల అధ్యక్షులు మసాడి భీమన్న కార్యనిర్వహక కమిటీ సభ్యులు తాంగుల రమేష్, మండల కన్వీనర్ కొర్ర భాను ప్రసాద్, ఐటీ ఇన్చార్జి సాలెబు అశోక్, మండల నాయకులు తల్లె త్రిమూర్తులు పాల్గొన్నారు.

సంగీత రంగంలో విస్తృత అవకాశాలు

ముజిగల్ ప్రారంభోత్సవంలో ఆర్పి పట్నాయక్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : భారతదేశపు అతిపెద్ద మ్యూజిక్ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫామ్, ముజిగల్ తమ 9వ అత్యాధునిక సంగీత అకాడమీని విశాఖపట్నం లో ప్రారంభించింది. ఈ కేంద్రాన్ని సంగీత దర్శకుడు, గాయకుడు, సినీ దర్శకుడు ఆర్.పి. పట్నాయక్ ప్రారంభించారు. దాదాపు 2000 చదరపు అడుగుల విస్తీర్ణం లో నగరంలోని ఎంవిపి కాలనీ ప్రధాన రహదారి వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ ముజిగల్ మ్యూజిక్ అకాడమీ విశాఖలో ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. ఈ అకాడమీ ద్వారా నగరంలోని సంగీత పై ఆసక్తి ఉన్నవారికి ఉపయుక్తంగా ఉంటుంది అన్నారు. ముజిగల్ ఫౌండర్ డాక్టర్ లక్ష్మీనారాయణ ఏలూరి మాట్లాడుతూ ఈ అకాడమీ గాత్రం, వాయిద్యంతో సహా సంగీతం నేర్చుకోవడానికి అత్యంత అనుకూల మైనదన్నారు. దాదాపు 500 మంది విద్యార్థులకు పలు బ్యాచ్‌లుగా బోధన చేసే సౌకర్యాలు కలిగి ఉందన్నారు. ఈ మ్యూజిక్ అకాడమీలో పియానో, కీబోర్డ్, గిటార్, డ్రమ్స్, కర్నాటిక్‌వోకల్స్, హిందుస్తానీ వోకల్స్, వెస్ట్రన్ వోకల్స్ లో బోధన చేస్తామన్నారు. ఈ మ్యూజిక్ అకాడమీ ప్రారంభం తరువాత, తొలి నెలరోజులూ నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఒక నెల పూర్తి ఉచితంగా సంగీత విద్యను అందించనున్నామన్నారు. సంగీత అభ్యాసంలో సమగ్రమైన కార్యాచరణ అందించడం ద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రూపాలలో బోధనతో సంగీత విద్యలో అత్యున్నత ప్రమాణాలను ముజిగల్ అకాడమీ ఏర్పాటు చేసింది అన్నారు. ఓ నిర్మాణాత్మక కరిక్యులమ్ (బోధనాంశాలు), పీరియాడిక్ ఎస్సెస్‌మెంట్స్, సర్టిఫికేషన్, అందుబాటులోని ఫీజు, సుశిక్షితులైన అధ్యాపకులు ఉన్నాయన్నారు. ఇదే కేంద్రంలో సంగీత పరికరాలను సైతం విక్రయాలకు అందుబాటులో ఉంచామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముజిగల్ విశాఖ కేంద్రం ప్రతినిధి రవి, అల్వార్ దాస్ విద్యాసంస్థల డైరెక్టర్ దివ్య దాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ మహిళా చైర్‌పర్సన్‌గా డాక్టర్ గీతా శ్రీకాంత్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ఉత్తరాంధ్రకు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, సామాజికవేత్త డాక్టర్ యార్లగడ్డ గీతా శ్రీకాంత్ కీర్తి కిరీటంలో మరో కలికితురాయి వచ్చి చేరింది. ఇప్పటికే పారిశ్రామిక వేత్త, సామజిక వేత్తగా విశేష సేవా కార్యక్రమాలతో గీతా శ్రీకాంత్ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో.. అందులో ప్రత్యేకంగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పరిధిలో మహిళా పారిశ్రామిక వేత్తల వృద్ధికి అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మహిళ పారిశ్రామిక వేత్తలు ఆ దిశగా విజయం సాధించేందుకు నిత్యం అవగాహన కార్యక్రమాలు, మార్కెటింగ్ మెలుకువలను చేరువ చేస్తూ జిల్లా సర్వతోముఖాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్నారు. ఈ నేపధ్యంలో యార్లగడ్డ గీతా శ్రీకాంత్ సేవలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ మహిళా విభాగం చైర్ పర్సన్‌గా డాక్టర్ యార్లగడ్డ గీతాశ్రీకాంత్ ను నియమించింది. విజయవాడలోని మురళి ఫార్చ్యూన్ హెూటల్ లో జరిగిన వార్షిక సమావేశంలో ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పొట్లూరి భాస్కరరావు.. మహిళా విభాగం చైర్ పర్సన్‌గా గీతా శ్రీకాంత్‌ను నియమించినట్లు ప్రకటించారు. తనకు ఈ భాద్యతను అప్పజెప్పడం పట్ల ధన్యవాదాలు తెలిపిన డాక్టర్ యార్లగడ్డ గీతా శ్రీకాంత్.. మరింత ఉత్సాహంతో ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని పని చేస్తానని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతీ జిల్లాలో మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందిచి, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయ్యనున్నట్లు స్పష్టం చేశారు.

పక్షవాత రోగికి పెన్షన్ మంజూరు చేయండి

మండల జనసైనికుడు రాము

విశాలాంధ్ర - చింతపల్లి : ఏడాది కాలంగా పక్షవాత వ్యాధితో బాధపడుతూ ఇంటికే పరిమితమైన గెమ్మేలి సోమరాజు (40) కు పెన్షన్ మంజూరు చేయాలని మండల జనసైనికుడు పులి సీతారాం అన్నారు. మండలంలోని కిటుముల పంచాయతీ పరిధిలోని మునసల బంధ గ్రామాన్ని ఆదివారం సందర్శించిన ఆయన పక్షవాతంతో బాధ పడుతున్న సోమరాజును పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వాలంటీర్ వ్యవస్థలను తీసుకువచ్చి అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తున్నామని చెప్పుకోవడం తప్ప ఇటువంటి పక్షవాతం తో ఇబ్బంది పడుతున్న అనేక మందికి పెన్షన్ సదుపాయం కల్పించకపోవడం వైకాపా ప్రభుత్వ వైఫల్యంగా ఆయన అభివర్ణించారు. పక్షవాత వ్యాధితో బాధపడుతూ ఇంటికి పరిమితమై, కనీసం కాలకృత్యాలు తీర్చుకోలేని దుస్థితిలో ఉన్న సోమరాజు వంటి బాధితులను గుర్తించి ప్రభుత్వమే ఆదుకో వలసిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాలలో ఇటువంటి రోగులను ఎందుకు గుర్తించలేక పోతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు దీర్ఘకాలిక రోగులను గుర్తించి పెన్షన్ మంజూరు చేసి ఆ కుటుంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికుడు కూడా అబ్బాయి దొర పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలుతుంది : మాజీ మంత్రి బండారు

విశాలాంధ్ర - పరవాడ : రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలు తుందని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆదివారం ఉదయం రాష్ట్ర గవర్నర్ ను కలిసేందుకు తన నివాసం నుంచి బయలు దేరిన బండారును పోలీసులు అదుపులోకి తీసుకు నేందుకు ప్రయత్నించారు. దీంతో బండారు తమ నివాసం వద్దే సామూహిక నిరాహార దీక్షకు దిగారు. ఈ సందర్భంగా సీఎం జగన్ పైన, సీఐడీపైన తీవ్ర విమర్శలు చేశారు. సీఐడీని అడ్డం పెట్టుకొని పద్నాలుగేళ్ల ముఖ్య మంత్రిగా పనిచేసిన చంద్ర బాబును అక్రమంగా అరెస్ట్ చేసి సీఎం జగన్ మోహన్ రెడ్డి పైచాచిక ఆనందాన్ని పొందుతున్నారని మండిపడ్డారు. తక్షణమే చంద్రబాబు నాయుడుని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలో జరగబోయే పరిణామాలకు జగన్మోహన్ రెడ్డి బాధ్యత వహించ వలసి ఉంటుందని హెచ్చరించారు. కాగా బండారుకు పలు ప్రాంతాల నుంచి పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మద్దతు తెలిపారు.

చంద్రబాబు అరెస్టు అన్యాయం

విశాలాంధ్ర - మునగపాక : మండల జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. మాజీ సీఎం చంద్రబాబు నాయుడును నోటీసులవ్వకుండా అరెస్టు చేయడం చట్ట విరుద్ధమని అన్నారు. రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలు వైసీపీ ప్రభుత్వం చేస్తుందని ధ్వజమెత్తారు. సందర్భంగా మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ విజయకుమార్‌ను గెలిపించాలని కోరారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయవలసిన అవసరం ఉందని అన్నారు. బూత్ కమిటీ ఇన్చార్జిలు తమ పనులు సక్రంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కె.చంద్రమోహన్, ఉపాధ్యక్షులు మొల్లేటి ఆనంద్ అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.